జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 23-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 318 పేజీలు: 4 వెల : రూ.7




# మగటపల్లి వారి.. మోసం


* ఇదే నిత్య కృత్యమా?
* ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయం!
* నిబంధనలు కాలరాస్తున్న యజమానులు
* అధికారుల మొద్దునిద్రతో వినియోగదారులకి నష్టం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 22(వార్త):** నగరంలోని ప్రసిద్ధ మగటపల్లి ఐరన్ అండ్ హార్డ్‌వేర్ స్టోర్‌లో వినియోగదారులను మోసగిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. ఎంఆర్‌పీ కన్నా అధిక ధరకు వస్తువులు విక్రయిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే ఇష్టముంటే కొనండి.. లేకుంటే లేదు.. అని నిర్లక్ష్యంగా సమాధానం యజమాని నుంచి వస్తోంది. ఇదే విషయమై తూనికలు కొలతల శాఖాధికారులకు ఫిర్యాదు చేస్తే ఆధారాలు ఇవ్వండి న్యాయం చేస్తామని చెప్పి ఆ తర్వాత మొద్దునిద్ర ప్రదర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే..

బాబు అనే వ్యక్తి ఈనెల 18న కొనుగోలు చేసిన నిటోబాండ్ ఈపీ అనే బంధక ద్రావకం (స్లాబ్ జాయింట్ చేసే గమ్ము) పై ముద్రించిన గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ) రూ.1,275. కానీ మగటపల్లి వారు ఏకంగా రూ.1,300 వసూలు చేశారు. అదనంగా బ్రష్ కొన్నందుకు మరో రూ.40 వసూలు చేసి మొత్తం బిల్లు రూ.1,340కి చేరింది. దీన్ని ఫోన్ పే ద్వారా బాబు చెల్లించారు. అయితే దుకాణం యజమానులు బిల్లు ఇవ్వలేదు. ఇంటికి చేరుకున్న బాబు ఎంఆర్పీ కంటే అదనంగా వసూలు చేశారని గుర్తించి మరుసటి రోజు వెళ్లి బిల్లు అడిగారు. అయితే బిల్లు ఇచ్చేందుకు వాళ్ళు నిరాకరించడంతో తాను ఫోన్ పే ద్వారా చెల్లించిన మొత్తాన్ని వారికి చూపించాడు. దీంతో వారికి ముందటి రోజు డేట్ వేసి బిల్లు ఇచ్చారు. తర్వాత బాబు ఫోన్‌పే ద్వారా చెల్లించిన లావాదేవీ స్క్రీన్‌షాట్, బిల్లు, ఉత్పత్తి (ప్రొడక్ట్) ఫోటోలు వంటి ఆధారాలు సిద్ధం చేసుకుని తూనికలు కొలతల శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. "బిల్లు పంపండి, ఫోటోలు పంపండి" అన్న అధికారి రాజా రమేష్.. వాటిని పంపిన తర్వాత మాత్రం ఒక్కసారి కూడా స్పందించలేదు! 4 రోజులు గడిచినా స్పందన శూన్యం.


## తప్పు జరిగితే క్షమాపణ, కానీ డబ్బు వెనక్కి ఇవ్వం..

దుకాణదారుడిని నేరుగా కలిసి వివరించగా, "అదేదో చిన్న పొరపాటు అయి ఉంటుంది" అంటూ మాటలు చెప్పేసినా, అదనంగా వసూలు చేసిన డబ్బు మాత్రం తిరిగి ఇవ్వలేదు! వినియోగదారుల హక్కులు చిన్నచూపు గురయ్యేలా వ్యవహరిస్తున్న వైనం ఇది. ఇలాంటి పెద్ద బ్రాండ్ ఉత్పత్తులపైనే ఇలా చేస్తే... ఇక చిన్న మోటార్ పంపులు, పెయింటులు, ఇతర సామాగ్రిపై ఎంతవరకు మోసం జరుగుతుందో ఊహించండని కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## నిబంధనల్ని విస్మరించిన వారిపై చర్యలు లేవా?

తూనికలు కొలతల శాఖ అధికారులు కేవలం ఫిర్యాదు నమోదు వరకు పరిమితమై, క్షేత్రస్థాయిలో అడుగేయకుండా "ఫైలులో" దాచేస్తున్న తీరుపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. వినియోగదారులు న్యాయం కోసం ఇలాగే తల పట్టుకోవాలా? ప్రజా సేవలో ఉన్నవారు ఏ విధంగా స్పందించాలి? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో మారుమోగుతున్నాయి.






## బాబు ఒక్కడే కాదు!

ఇలా మోసపోతున్న వినియోగదారులెందరో. అధికారుల నిర్లక్ష్యంతో, నియంత్రణలలో లోపాలతో, ప్రజలు మోసపోతున్నారు. మగటపల్లి దుకాణంలో బాబు మోసపడ్డాడు. మరి మిగతా వారికేంటి? అధికార యంత్రాంగం మేలుకోవాలనుకునే సమయం ఇది. న్యాయం ఒక్కోసారి ఆలస్యంగా రావచ్చు. కానీ అధికారుల తీరుతో అది అసాధ్యమైతే... ప్రజలే రోడ్డెక్కే పరిస్థితి తప్పదు!

## ఇవి పాటిస్తే.. వినియోగదారులకు న్యాయం..

తూనికలు కొలతల శాఖాధికారులు దుకాణాలను నెలకు ఒకసారి అకస్మిక తనిఖీలు చేసి, నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదు కోసం ప్రత్యేక యాప్/వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయాలి. బిల్లు, స్క్రీన్‌షాట్, ఫోటోలు అప్‌లోడ్ చేసే వేదిక, 48 గంటల్లో స్పందించే వ్యవస్థ ఉండాలి. ఎమ్మార్పీ పై అధిక ధరలు వసూలు చేయడం నేరమన్న విషయం గ్రామం నుంచీ నగరం దాకా తెలియజేసే ప్రచారం చేయాలి. ధృవీకృత ధర మార్కింగ్, బిల్లింగ్ విధానంపై శిక్షణతోపాటు నియమావళి స్పష్టం చేయాలి. క్యూ ఆర్ కోడ్ ఆధారిత పారదర్శక బిల్లింగ్ వ్యవస్థను వెంటనే తీసుకువస్తే వినియోగదారులకు న్యాయం జరిగే అవకాశం ఉంది.




# ఫిషరీస్ కోర్సుకు డిమాండ్

* ఈ కోర్సులో చేరేందుకు విద్యార్థుల ఆసక్తి
* ఇంటర్ పరీక్షల్లో సత్తా చాటిన ఆమదాలవలస జూనియర్ కళాశాల ఫిషరీష్ విద్యార్థులు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 22 (వార్త):** ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిషరీష్ కోర్సు చదివిన విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో సత్తా చాటారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ కళాశాలలో ఫిషరీస్ కోర్సుకు మంచి డిమాండ్ ఉంది. ఈ కోర్సులో చేరేందుకు విద్యార్థులు సైతం ఆసక్తి చూపుతున్నారు. కోర్సు బోధించేందుకు అధ్యాపకులు పూర్తిస్థాయిలో ఉండడం, సక్రమంగా బోధిస్తుండడంతో విద్యార్థులు ఇటీవల జరిగిన పరీక్షల్లో మంచి మార్కులు సాధించారు. షిషరీస్ కోర్సులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు అంపోలు అస్మిత -483 మార్కులు, కంచరి గుణప్రియలు -482, ఊట పద్మావతి -473 మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. సిద్ధాంతం స్పందన 469,ఉంగటి కావ్య-461,పైడి లిఖిత-443, తోట ఢిల్లేశ్వరి 416 మార్కులతో సత్తా చాటారు. అదేవిధంగా కొచ్చెర్ల సాయి -953 మార్కులు, చుక్కా శ్రావ్య -929, కుప్పిలి స్రవంతి -910, అమలాపురపు తేజేశ్వరి-903, మైలపల్లి కృష్ణ-903, మైలపల్లి పోలీసు-900, మూల కృష్ణశ్రీ-854, దుమ్ము లక్ష్మణరావు -818 మార్కులు సాధించారు. దీనిపై కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యామ్ సుందర్, అధ్యాపకులు యం.వి.రమణమూర్తి, టి.సుబ్రహ్మణ్యం, డి.నారాయణరావు, స్వామితో పాటు అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## ఐఏఎస్‌కు ఎంపికైన వెంకటేష్‌కి కేంద్రమంత్రి అభినందన



**శ్రీకాకుళం, ఏప్రిల్ 22(వార్త):** సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లా యువకుడు బన్న వెంకటేష్ ఆల్ ఇండియా 15వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటిన సందర్భంగా కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఆయనను ఫోన్ లో అభినందించారు. వెంకటేష్ తండ్రితో కూడా మాట్లాడి శుభాకాం క్షలు తెలియజేశారు. భవిష్యత్తులో దేశ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ, జిల్లాకి గర్వకారణంగా మరింతమందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలి

**-జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ**

**-పారిశుధ్యం, తాగునీటి సమస్యపై దృష్టి సారించాలి**

**-ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**




**శ్రీకాకుళం, ఏప్రిల్ 22(వార్త):** జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పార్టీలకతీతంగా జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళ్లాలని, అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై నడుస్తూ జిల్లా అభివృద్ధి పథంలో పయనించేలా సమష్టి కృషి చేసి భాధ్యతతో పనిచేయాలని, త్రాగునీటి సమస్యలేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, స్థాయి సంఘాల అధ్యక్షురాలు పిరియా విజయ అన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళంకు సంబంధించి 2,4,1, 7వ స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. కార్యక్రమానికి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు పిరియా.విజయ నిర్వహించిన 2,4,1,7వ స్థాయి సంఘ సమావేశాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రతినిధి జిల్లాలో చేపడుతున్న శ్రీనిధి, బ్యాంకు లింకేజి,వృద్ధాప్య, వితంతు పింఛన్ల పంపిణీ వివరించగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ చాలా పింఛన్ల నిలుపుదల చేశారని నిలుపుదల చేసేందుకు తగిన కారణాలు సంబంధిత పింఛన్ దారునికి తెలియజేయాలన్నారు.

పరిశ్రమలు, జిల్లా పంచాయతీ అధికారి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. చేనేత జౌలు శాఖ ప్రతినిధి జిల్లాలో చేపడుతున్న రాయితీలు, పించన్లు, ముద్రాలోన్లు తదితర వివరాలు వివరించారు. గృహనిర్మాణ సంస్థ ప్రతినిధి గృహనిర్మాణ పిఎమ్ఏవై అర్బన్ బిఎల్సి, పిఎమ్ఏవై గ్రామీణ్, ప్రధాన మంత్రి జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ తదితర అంశాలు వివరించారు.

జిల్లా గ్రామీణ నీటి యాజమాన్యసంస్థ జిల్లాలో చేపడుతున్న ఉపాధి హామీ పనుల వివరాలను జాబ్ కార్డ్స్, భీమా తదితర అంశాలు పిడి సుధాకర్ వివరించారు.

ఆమదాలవలస శాసన సభ్యుల కూన రవికుమార్ జిల్లాలో చేపడుతున్న రోడ్ల పనులపై వివరణ కోరారు. అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ చెరువు గట్టు పై నుండి రోడ్లు వేయాలని, చెరువు ఘర్భాల నుండి వేయవద్దన్నారు. పశువులకు మంచినీటి తొట్టెలు ఏర్పాటుపై ఆరా తీశారు. గతంలో కట్టిన మంచినీటి తొట్టెలు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వినియోగించుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లా పంచాయతీ అధికారిని జిల్లాలో చేపడుతున్న పనులపై ఆరాతీసి కూటమి ప్రభుత్వం పారిశుద్యంపై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తుందన్నారు. పంచాయతీ నిధులు రోడ్డు నిర్మాణాలకి ఖర్చు చేయకుండా, త్రాగు నీరు, పారిశుధ్యానికి ఖర్చు చేయాలన్నారు.

చెత్త, దోమలతో గ్రామాలు నిండిపోయాయని, కాలువల నిర్వహణపై శ్రద్ధ చూపాలని కూన రవి అన్నారు. స్మశాన వాటిక నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం ఎస్సి ఆర్డబ్ల్యూఎస్ పై సమీక్షించి నేటికీ చేపడుతున్న పనులపై ఆరా తీశారు. బోర్వేల్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతీ పంచాయతీలో మెటీరియల్ ఉంచడమే కాకుండా పూర్తి స్థాయిలో రికార్డులు నిర్వహించాలన్నారు. పర్యవేక్షణలోపమే ప్రధాన కారణమని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్, పిఆర్, జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కి ప్రత్యేక శిక్షణ కొరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వంశధార, బహుద నదుల అనుసంధానంపై గత తెలుగుదేశం పాలనలో అనుమతులు పొందడం జరిగిందన్నారు. దానిని గత ప్రభుత్వం నిలిపివేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మళ్లీ ప్రతిపాదనలు పంపించవలసినదిగా సూచించిందన్నారు.

అనంతరం విద్యుత్ శాఖ కన్స్ట్రక్షన్స్ అధికారులతో సమీక్షించి ఆరాతీశారు. శాసన సభ్యులు కూన రవి కుమార్ మాట్లాడుతూ విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండకపోవడం వలనే విద్యుత్ పూర్తి స్థాయిలో అందుబాటులో లేదని, విద్యుత్ అందుబాటులో లేకపోవడం వల్ల జిల్లాకు పరిశ్రమలు రావడం లేదని పేర్కొన్నారు. పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలతో అసభ్యకరంగా, అనుచితంగా వ్యవహరిస్తే వారిపై తీవ్రమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ , శ్రీకాకుళంకు సంబంధించి 3,5, 6వ స్థాయీ సంఘాలు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరములో మధ్యాహ్నం గం.3.00 లకు నిర్వహించడం జరిగింది. సిరిపురం జగన్మోహన రావు అధ్యక్షతన 6వ స్థాయీ సంఘ సమావేశం నిర్వహించడమైనది. ఈ కమిటీ లో ఎస్.సి. కార్పొరేషన్, సాంఘిక సంక్షేమ శాఖ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పౌర సరఫరాలు, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ , జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ మరియు ఎంపవర్ మెంట్ శాఖల ప్రగతి నివేదికలపై సమీక్షించారు.

మధ్యాహ్నం 4 గంటలకు 3 వ స్థాయీ సంఘంలో వ్యవసాయ శాఖ, పట్టు పరిశ్రమల శాఖ,ఉద్యాన వనశాఖ,అటవీ శాఖ, పశుసంవర్ధక శాఖ, మార్కెటింగ్ శాఖ, మత్స్య శాఖలు ఇచ్చిన ప్రగతి నివేదికల పై సమీక్షించారు.


ఈ స్థాయీ సంఘ సమావేశములో ఎం.ఎల్.సి. పాలవలస విక్రాంత్, హిరమండలం జెడ్.పి.టి.సి.సభ్యులు పొగిరి. బుచ్చిబాబు , లావేరు జెడ్.పి.టి.సి. సభ్యులు మీసాల సీతంనాయుడు పాల్గొన్నారు.


సాయంత్రం గం.5.00 లకు జంపు కన్నతల్లి అధ్యక్షతన 5వ స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు.

ఈ స్థాయీ సంఘ సమావేశము లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థ అధికారుల ప్రగతి నివేదికలు సమీక్షించడమైంది.

ఈ స్తాయీ సంఘ సమావేశములో పలాస జెడ్.పి.టి. సి. సభ్యులు మచ్చ.రత్నాలు, కాయల రమణ, జెడ్.పి.టి.సి. సభ్యులు , జి. సిగడాం పాల్గొన్నారు.

ఈ స్థాయి సంఘ సమావేశాలకు శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, ఆమదలవలస శాసన సభ్యులు కూన రవి కుమార్, ఎం.ఎల్.సి. పాలవలస విక్రాంత్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ సిరిపురం జగన్మోహన్ రావు , జెడ్.పి.టి. సి సభ్యులు హిరమండలం పొగిరి బుచ్చిబాబు, జెడ్.పి.టి.సి సభ్యులు, వీరఘట్టాం జంపు కన్నతల్లి, జెడ్.పి.టి.సి. సభ్యులు , జి.సిగడాం కాయల రమణ , జెడ్.పి.టి.సి. సభ్యులు, పలాస మచ్చ రత్నాలు , జెడ్.పి.టి.సి. సభ్యులు, లావేరు సీతం నాయుడు ,పర్యవేక్షక ఇంజినీర్లు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్య, రహదారులు మరియు భవనాలు, విద్యుత్, నీటి పారుదల శాఖలు, సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, బి.సి.కార్పొరేషన్, వ్యవసాయ శాఖ, ప్రణాళిక శాఖ, పట్టుపరిశ్రమ శాఖా, జిల్లా ఉద్యాన వన శాఖ, అదనపు అటవీ శాఖ, జిల్లా గ్రామీణ నీటి యాజమాన్యసంస్థ , జిల్లా పంచాయతీ, ఐ.సి.డి.ఎస్, గృహనిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, సరుబుజ్జిలి జెడ్పీటిసి సురవరపు నాగేశ్వర రావు, కంచిలి జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి పొందూరు జెడ్పీటిసి లోలుగు కాంతా రావు, బూర్జ జెడ్పీటిసిబెజ్జిపురం రామారావు, సంతబొమ్మాళి జెడ్పీటిసి పాలవలస వసంత కుమార్, గార జెడ్పీటిసి మార్పు సుజాత, ఆముదలవలస జెడ్పీటిసి బెండి గోవింద రావు, సీతంపేట జెడ్పీటిసి సవర లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

**సరుబుజ్జిలి, ఏప్రిల్ 22(వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసిన ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టులపై అవగాహన కలిగి ఉంటారని అందుకు నాణ్యమైన విద్య కావాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు కు చేర్పించాలిని పాతపాడు స్కూల్ విద్య కమిటీ చైర్మన్. బగ్గు రాజు తల్లి తండ్రులను కోరారు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించండానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లి తండ్రులతో మాటలు ఆడారు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా భోజనం దుస్తులు పుస్తకాలు లోపంతో పాటు నాణ్యమైన విద్య అందిస్తామని వివరించారు ప్రభుత్వ పాఠశాలల్లో బాగుపడాలంటే ఉపాధ్యాయులు ఉద్యోగులు కావాలంటే పిల్లలు ఉజ్వల భవిష్యత్తు మెరుపడాటానికి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు గత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు అనేక రంగాల్లో ఉన్నతమైన స్థానం లో ఉన్నారని దీనిని అవగాహన చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించంచాలిని చైర్మన్ గారు బగ్గరాజు గారు విజ్ఞప్తి చేశారు.

## నంది అవార్డు గ్రహీత నాగేశ్వరరావుకు సన్మానం



**పలాస, ఏప్రిల్ 22(వార్త) :** ఉగాది నంది పురస్కారాలు పురస్కారోత్సవం 2025 పిక్ సొసైటీ సౌజన్యంతో, పాన్ ఇండియా సోషల్ కల్చరల్ అసోసియేషన్ వారు అనేక మందికి అనేక వివిధ రంగాల్లో కష్టపడినటువంటి వారికి వారి ఆనందం కోసం నంది అవార్డులు అనేది ఇవ్వడం జరిగిందని శ్రీ సత్య సాయి విద్యావిహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరం అన్నారు. ఎంపీయుపి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ గొర్లి నాగేశ్వరావుకి కూడా నంది అవార్డు లభించడం మంగళవారం రామకృష్ణాపురంలోని శ్రీ సత్య సాయి విద్య విహార్ పాఠశాలలో సన్మానం చేశారు. ప్రతిష్టాత్మక నంది అవార్డు పొందిన సందర్భంగా గొర్లె నాగేశ్వరరావుకి సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురము వారు దుస్సేలువాతో సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, వైస్ ప్రిన్సిపాల్ మురళి, ప్రైమెరి ఇంచార్జి సూర్యతేజ ఉపాధ్యాయులు అనుదీప్, శ్రీనివాస్, రవి శంకర్, హేమంత్, సాంబమూర్తి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జెడ్డేమ్మతల్లి వార్షికోత్సవం

**మెళియాపుట్టి, ఏప్రిల్ 22(వార్త) :** కోసమాల గ్రామంలో వెలిసిన జెడ్డెమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. మెళియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో వెలసిన జడ్డమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం చేపట్టి నేటికీ ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం నాడు ఉదయం మొదలుకొని భక్తి గీతాలు ఆలాపన, పూజాది కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మధ్యాహ్నం 2200 మందికి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. అనంతరం సాయంత్రం భక్తి గీతాలు ఆలాపనతో పాటు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. జెడ్డెమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకల్లో దీర్ఘాసి సుందర్రావు, సోనాపురం దయానంద్, అంకడాల తవిటన్న, అట్ల రవి, బొచ్చు ప్రసాద్, డివిఎన్ సురేష్ కుమార్, భాస్కర్ రావు, పసర ఉమశంకర్, జీ. ఈశ్వరరావు, ఎస్. సాయి, పినబాకల ఆదినారాయణ, ఎస్. సత్యం, జి. హరి లతోపాటు గ్రామస్తులు, భక్తులు, యువకులు, మహిళలు ప్రతి ఒక్కరు గ్రామ దేవత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# బత్తిలి పాఠశాలను సందర్శించిన డీఈవో



**భామిని, ఏప్రిల్ 22(వార్త):** భామిని మండలం బత్తిలి జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారిణి రమాదేవి మంగళవారం సందర్శించారు. ఈ మేరకు పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు రాడ వెంకటరమణ, పీడీ బుల్లెమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## జనసేన కియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

**భామిని, ఏప్రిల్ 22(వార్త):** ఘనసార గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి మడపాన అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. ప్రతీ జనసైనికుడికి, వీర మహిళకు క్రియాశీలక సభ్యత్వ కార్డ్, ఇన్సూరెన్స్ కాపీతో పాటు పవన్ కళ్యాణ్ సందేశం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జనసైనికుడికి ఈ కిట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఘనసర జనసైనికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





## సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలి

**మెళియాపుట్టి, ఏప్రిల్ 22(వార్త):** సమాజంలో తనవంతు పాత్ర నిర్వహించే క్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యులయ్యేలా అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖధికారులు ఎస్. దేవేంద్రరావు, మల్లారెడ్డి పద్మనాభం అన్నారు. భవిత కేంద్రం నందు గతంలో నిర్వహించిన వైద్యనిర్ధారణ శిబిరంలో అర్హులైనటువంటి 13 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆల్మీకో సంస్థ వారు ఏడిఐపి పథకంలో భాగంగా సామాజిక న్యాయం, సాధికారత సాధించే క్రమంలో భాగంగా రోలేటర్స్ 3, బి టి ఈ 4, కమోడేటు చైర్స్ 2, సిపి వీల్ చైర్ 1, ట్రై సైకిల్ 1, ఎల్బో స్టిక్స్ 2 ఉపకరణాలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లతోపాటు స్థానిక ప్రధానోపాధ్యాయులు తదితరులు ఈ విషయమై అనేక అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యు.గణపతిరావు, ఎస్ఎంసి చైర్మన్ బూరగాన చిన్నబాబు, ఉపాధ్యాయులు ఝాన్సీరాణి, శివప్రసాద్, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి



**మందస, ఏప్రిల్ 22(వార్త):** మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యం చేయాలని కాశీబుగ్గరూరల్ సీఐ ఎం. తిరుపతిరావు, మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. మందస పోలీసు స్టేషన్లో జీఎంఎస్ కేఎస్లతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గంజాయి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో నిఘా పెట్టాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రహదారి నిబంధనలను తప్పక పాటించేలా చూడాలని కోరారు. మైనర్లు వాహనాలను నడపవద్దని, మద్యం తాగి వాహనాలను నడపితే జరిగే అనర్థాలు, సవరించిన నిబంధనలతో భారీగా జరిమానాలపై గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. ప్రధానంగా సైబర్ క్రైం పట్ల కూడా చైతన్యం చేయాలన్నారు. తెలియని ఫోన్ నంబర్ల నుంచి ఆధార్కార్డు వివరాలు, బ్యాంక్ ఖాతాల వివరాలను అడిగితే ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని చెప్పాలన్నారు. సైబర్ నేరగాళ్లు ఎంతో తెలివిగా వ్యవహరించి, బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారని గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, చెప్పాలన్నారు. మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, గ్రామాల్లో వివాదాలు సృష్టించవద్దని, స్నేహభావంతో ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రీబాయి పూలే విగ్రహం ఆవిష్కరణ

**మందస, ఏప్రిల్ 22(వార్త):** మందస పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఆవరణలో సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య చేతుల మీదుగా జరిగిన ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం వక్తలు మాట్లాడుతూ స్త్రీ విద్య ప్రోత్సహానికి, అప్పటి సామాజిక దురాచారాలను రూపుమాపడానికి సావిత్రీబాయి పూలే ఎంతో కృషి చేశారన్నారు. మందస మండల వి ద్యాశాఖాధికారి ఎం. లక్ష్మణరావు మాట్లాడుతూ అనాడే విద్య ప్రాధాన్యతను గుర్తించి ఎన్ని అవమానాలు ఎదురైనా మహిళలకు విద్యాబోధన చేపట్టారని, సాంఘిక దురాచారాల నిర్మూలన విద్య ద్వారా ఎదుర్కోవచ్చని గుర్తించారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.రమేష్ నాయుడు వి.జి పురం హెచ్.ఎం ఎర్రన్నాయుడు, మండల విద్యాశాఖ అధికారి-2 భాస్కర రావు, సొండిపూడి, బి.ఎస్ పురం, లోహరిబంద, కృష్ణాపురం, భేతాళపురం హైస్కూళ్ల హెచ్ఎంలతో పాటు విగ్రహదాతలు వై.అరుణశ్రీ, గున్న గంగాధరరావు, శివకేశవరావు, జి.మోహిని, కె.శ్రీనివాసరావు, విజయ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

**-ఎమ్మెల్యే గొండు శంకర్**

**-కిష్టప్ప పేటలో ఉన్నత పాఠశాల ప్రారంభం**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 22(వార్త):** విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సింగుపురం పంచాయతీ కిష్టప్పపేట గ్రామంలో పాఠశాలను ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలని చెప్పారు. విజ్ఞ తోనే గౌరవము సంపద కీర్తి లభిస్తుందని విద్యార్థులకు వివరించారు. గురువులను గౌరవిస్తూ ప్రణాళిక బద్దంగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో పాటించిన క్రమశిక్షణ మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని ఎమ్మెల్యే సూచించారు. గొప్ప విజయాలు సాధించిన స్వతంత్ర సమరయోధులను, ప్రముఖులను స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా జీవితంలో ఒక లక్ష్యానికి చేరుకునేలాగా నిరంతరం పట్టుదలతో కృషి చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎండిఓ గారు, సర్పంచ్ అరసవిల్లి సత్యవతి గారు,స్కూల్ హెచ్ఎం, విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తల్లిదండ్రులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



### ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని జీటీరోడ్డులో ఉన్న డీసీసీబీ బ్యాంకు వద్ద వేసవి తాపం అధికంగా ఉండడంతో డీసీసీబీ బ్యాంకు వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న పలువురు ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. బయటకు రావల్సి వస్తే గొడుగును ధరించాలని తెలిపారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ డి సత్యన్నారాయణ, టీడీపీ నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, టీడీపీ నాయకులు ఇప్పిలి తిరుమల, రమణమాదిగతో పాటు జీఎం వరప్రసాద్, జగదీష్, డీజీఎంలు సత్యన్నారాయణ, సునీల్, రమేష్ పాల్గొన్నారు.

# సమస్యల్లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా




**పలాస, ఏప్రిల్ 22(వార్త) :** వేసవి దృష్ట్యా త్రాగునీరు చేసేందుకు, మున్సిపాలిటీలో పలువార్డులను పరిశీలించి సమస్యలను గుర్తించామని, వాటి పరిష్కరించేందుకు తమ లక్ష్యమని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. మంగళవారం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ శివారు గ్రామాలైన చిన్నబాడాం, అంతరకుడ్డ, పెసరపాడు, నీలాపురం కాలనీ, తాళ్ల భద్ర, కోసంగిపురం లో సుడిగాలి పర్యటన చేసి పలు సమస్యలను గుర్తించారు. రోజు వారి శానిటేషన్ లో విధులలో భాగంగా తనిఖీ చేశారు. ప్రధానంగా వేసవి కాలం దృశ్య త్రాగునీటి కొరకు పై శివారు గ్రామాలైన ప్రజలు అందరినీ కలిసి వారితో మాట్లాడటం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఎక్కడ కూడా మంచినీటి సమస్య లేనట్లుగా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. అలాగే వీధి దీపముల కొరకు కూడా తనిఖీ చేయడం జరిగిందని, అవి కూడా బాగుగానే పని చేస్తున్నట్లు పై పర్యటనలో తెలుసుకోవడం జరిగిందని చెప్పారు. శానిటేషన్ పరంగా పారసాంబ లో కొన్ని మౌలిక సదుపాయంలు లేకపోవడం వలన కచ్చా కాలువలు ఉండటం వలన అక్కడ ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే జెసిబి సహాయంతో పారిశుధ్య కార్మికులను ఉపయోగించి కచ్చా కాలువలో పూడికను తీయించడం జరిగింది. పారసాంబలో రెండు సిసి రోడ్లు, రెండు సిసి కాలువలు అత్యవసరంగా కావాలని అక్కడ ప్రజలు విజ్ఞాపన చేయగా వాటిని మంజూరు కొరకు శాసనసభ్యుల వారి దృష్టికి, గౌరవ కౌన్సిల్ వారి దృష్టికి తీసుకువెళ్లి మంజూరు కొరకు ప్రతిపాదించడం జరుగుతుందని చెప్పారు . నీలాపురం కాలనీ తాళ్లభద్ర లో గల కొన్ని ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించడం జరిగింది. అక్కడ బస్ స్టాప్ నిర్మాణానికి స్థానిక ప్రజలు కోరగా సదరు పనిని శాసనసభ్యులు, కౌన్సిల్ దృష్టికి తీసుకొని వెళ్లేటట్లుగా నిర్ణయించడం అయినదని వెల్లడించారు. జయ రామచంద్రపురంలో శానిటేషన్ మెరుగుపరచడానికి, మరింత మెరుగైన శానిటేషన్ అందించడానికి అక్కడ గల శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. చినబాడాం లో కూడా కొన్ని అనాథరైజ్ లేఔట్లను గుర్తించి వాటిపై చర్యలు తీసుకొనుటకు గాను టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించడం జరిగిందని అన్నారు. అడవికొత్తూరు, రాజపురం రెండు గ్రామాలలో కూడా రోజువారి శానిటేషన్ను కొనసాగించమని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించడం జరిగిందని కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్లు ఉదయ్ పాత్రో, వెంకటేశ్వర్లు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారీ, రవాణాపై ఎక్సైజ్ దాడులు

**మందస, ఏప్రిల్ 22(వార్త):** మందస మండలంలోని బుడారిసింగి ప్రాంతంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. సీఐ కె. బేబి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో సాహుకారి సుశాంత్ అనే వ్యక్తిని 20లీటర్ల నాటుసారాతో పట్టుకున్నామన్నారు. సుశాంత్ నాటుసారా తీసుకెళ్తున్న హీరోహొండా గ్లామర్





వెహికల్ను సీజ్ చేసి, సుశాంత్ను అరెస్ట్ చేశామని సీఐ బేబి చెప్పారు. అందాల మోహనరావు అనే వ్యక్తిని ఇన్వాల్వ్ చేయడం జరిగిందన్నారు. కొండలోగాం పంచాయతీలో వీఆర్వో జె. తులసీదాసు, సర్వేయర్ వినోద్, డబ్ల్యుపీసీ-డి తులసీ ఆధ్వర్యంలో దాడులు చేసి, 800 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశామని, అదేవిధంగా 20 నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లుండజంక్షన్ వద్ద 25లీటర్ల నాటుసారా ప్యాకెట్లును సీజ్ చేశామని, రత్నాల ఢిల్లేశ్వరరావు అనే అరెస్ట్ చేశామన్నారు. నర్తు హేమరాజును ఇన్వాల్ చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి హీరో స్ప్లెండర్ ప్లస్ వాహనాన్ని సీజ్ చేసినట్టు సీఐ బేబీ తెలిపారు. నవోదయం 2.0 నాటుసారా నిర్మూలనలో భాగంగా ఏసీ ఎన్ఫోర్స్మెంట్ శ్రీకాకుళం టీం, మొబైల్ పెట్రోలింగ్ టీం, పీడీ ప్రసాద్(ఇచ్ఛాపురం), జీవీ రమణ(మొబైల్ పెట్రోలింగ్ పార్టీ), ఎం.శ్రీను(ఇన్చార్జి ఏఈఎస్), ఏఈఎస్టీఎఫ్ పలాస అధికారులు దాడుల్లో పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సస్పెండ్



**శ్రీకాకుళం, ఏప్రిల్ 22 (వార్త):** వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను ఆ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేస్తూ కేంద్ర కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటన విడుదలైంది. క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడి నట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆయన్ను పార్టీ నుంచి తొలగించినట్లు ప్రకటించారు. చాలాకాలంగా దువ్వాడ శ్రీనివాస్ పార్టీ కార్య కలాపాలకు దూరంగా ఉంటున్నారు. అలాగే శ్రీనివాస్ కుటుంబ వ్యవహారం కూడా ఒక కారణం కావచ్చని పలువురు భావిస్తున్నారు.

# చివరి ఆయకట్టుకు.. సాగునీరందిస్తాం




**✳ ఉత్తరాంధ్ర సాగునీటి కల సాకారం దిశగా ప్రభుత్వం ✳ వంశధార ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచండి ✳ ఒడిశాతో ఉన్న వివాదాన్ని పరిష్కరించుకుంటాం ✳ జూన్ నాటికి సుజల స్రవంతికి గోదావరి జలాలు ✳ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ✳ కలెక్టరేట్‌లో ధికారులతో సమీక్ష**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 22 (వార్త):** ఉత్తరాంధ్ర జిల్లాల సాగునీటి భవితవ్యాన్ని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పాత, కొత్త ప్రాజెక్టులన్నింటినీ సమాన ప్రాధాన్యతతో పూర్తి చేసి, ప్రతి చివరి భూమికి సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మంగళవారం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జలవనరుల శాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. బి.ఆర్.ఆర్. వంశధార ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరడి సైడ్ వియర్ వద్ద పేరుకుపోయిన ఇసుక మేటలను వెంటనే తొలగించి, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా హీరమండలం రిజర్వాయర్‌కు నిరంతరాయంగా నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒడిశాతో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. 88వ ప్యాకేజీలో 90 శాతం పనులు పూర్తయినా భూసేకరణలో జాప్యం, పరిహారం చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోవడంపై మంత్రి రామానాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఆలస్యం చేస్తున్న ఏజెన్సీలకు తక్షణమే నోటీసులు జారీ చేసి, టెండర్ నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులకు నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ, పనులు నెమ్మదిగా సాగుతుండటంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొట్ట ఎత్తిపోతల పథకం పూర్తయితే 12 టీఎంసీల నీరు హీరమండలం రిజర్వాయర్‌కు తరలించవచ్చన్నారు. గొట్ట బ్యారేజ్ ఆప్రాన్ పనుల కోసం రూ.12.81 కోట్ల టెండర్లను వెంటనే పిలవాలని ఆదేశించారు. వంశధార ఎడమ ప్రధాన కాలువ సామర్థ్యం 2480 క్యూసెక్కులు అయినప్పటికీ, ప్రస్తుతం 1800 క్యూసెక్కుల నీరు మాత్రమే అందుతోందని అధికారులు వివరించారు. 104 కిలోమీటర్ల మేర ఉన్న ఈ కాలువను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. షట్టర్ల కుంభకోణంపై చర్చ సందర్భంగా, కోర్టు అనుమతి పొందిన వెంటనే షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. రేగులపాడు ఆఫ్షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాల్లోని 108 గ్రామాలకు సాగునీరు అందుతుందని, ఇప్పటివరకు 45 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. భూసేకరణ సమస్యల పరిష్కారానికి స్థానికులతో చర్చలు జరుగుతున్నాయని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు వివరించారు. నాగావళి-వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ కోరారు. రణస్థలం పైడి భీమవరం పారిశ్రామిక వాడకు సాగునీటి ప్రాజెక్టుల నుంచి నిరంతరాయంగా నీటి సరఫరా ఉండేలా చొరవ చూపాలని ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్ ఈశ్వర రావు కోరారు. కళింగపట్నం, అంబల్ల వలస ఎత్తిపోతల పథకాల పనులు పూర్తి చేయాలని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ జలవనరుల శాఖ మంత్రిని కోరారు. సమావేశంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి, శాసనసభ్యులు గొండు శంకర్, మామిడి గోవిందరావు, ఎన్.ఈశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ నార్త్ కోస్ట్ చీఫ్ ఇంజనీర్ రామ్ గోపాల్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ ఈఈ పొన్నాడ సుధాకర రావు, వంశధార ఎస్ ఈ తిరుపతి రావు, జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నిఘా వ్యవస్థ.. మరింత బలోపేతం



**✳ గంజాయి రవాణా నియంత్రణకు చెక్‌పోస్టులు ✳ పోక్సో కేసుల బాధితులకు పరిహారం అందేలా చూడండి ✳ డీఐజీ గోపినాధ్ జట్టీ ✳ విశాఖపట్నం రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలతో సమీక్ష**

**విశాఖపట్నం, ఏప్రిల్ 22 (వార్త):** నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతికత వాడాలని, సీసీటీవీలు, డ్రోన్ల సహాయంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను డీఐజీ గోపీనాథ్ జట్టి ఆదేశించారు. విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగ నియంత్రణ, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ-అడిక్షన్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి వెంటనే జప్తు చేయాలని ఆదేశించారు. కేసుల్లో ఉన్న నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. గంజాయి రవాణాపై నియంత్రణ కోసం చెక్ పోస్టులు వద్ద నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారిపై ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లు వెంటనే అమలుచేయాలన్నారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. గంజాయి కేసులపై జాతీయ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా రివార్డు కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ఫోక్సో కేసుల బాధితులకు కలెక్టర్ల ద్వారా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో నిందితులపై ప్రత్యేక హిస్టరీ షీట్లు తెరవాలని, వారి భద్రత కోసం శక్తి యాప్, శక్తి బృందాల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మరక్షణ, శిక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలన్నారు. సైబర్ క్రైమ్ సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో ఎస్పీలు కేవీ మహేశ్వర రెడ్డి, తుహిన్ సిన్హా, అమిత్ బర్దర్, వకుల్ జిందాల్, మాధవ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలను తరలించొద్దు

**● ఎంఈవోకు చొర్లంగి గ్రామస్థుల వినతి**

**హిరమండలం, ఏప్రిల్ 22(వార్త):** మా గ్రామంలోనున్న పాఠశాలను ఇతర గ్రామానికి తరలించొద్దని గ్రామస్థులు మండల విద్యాశాఖాధికారిని వేడుకున్నారు. ఈ మేరకు చొర్లంగి ఎంపీయూపీ పాఠశాల కమిటీ అధ్యక్షుడు, గ్రామస్థులు చేరుకుని పాఠశాలను తరలించవద్దంటూ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యా శాఖాధికారి కె.రాంబాబును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడు వంగపల్లి సూర్యారావు, సభ్యులు రాడ హేమలత, గేదెల వెంకట లక్ష్మి తదితరులు మాట్లాడుతూ, ఒకటి నుంచి ఐదో తరగతుల విద్యార్థులను తరలించకుండా చొర్లంగి ఎంపీయూపీ పాఠశాలలోనే కొనసాగించాలన్నారు. తుంగతంపర పాఠశాలలో కలిపితే పిల్లలు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొంటాయ న్నారు. తుంగతంపర పాఠశాలకు వెళ్లే రహదారిలో పాతపట్నం-ముఖలింగం ప్రధాన రహదారి దాటాల్సి వుందని, దీంతో పాటు అదే రహదారిలో పెద్ద నేల బావి ఉందని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. చొర్లంగి నుంచి తుంగతంపర కాలనీ పాఠశాలకు తరలించే యత్నం మానుకోవాలని వారు సూచించారు. ఈ మేరకు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. వీరితోపాటు ఉర్లాపు రమణమూర్తి, పి.లలిత తదితరులున్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక





## తప్పుడు ర్యాంకులతో నారాయణ.. శ్రీ చైతన్య మోసం

**పలాస, ఏప్రిల్ 22(వార్త):** తప్పుడు ర్యాంకులతో నారాయణ శ్రీ చైతన్య విద్య సంస్థ యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రవి ఆరోపించారు. పలాస సిపిఐ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకే విద్యార్థి ఏకకాలంలో వేరు వారి కళాశాలలో ఏ విధంగా చదువుతారని ప్రశ్నించారు విద్యార్థుల హాల్టికెట్ నెంబర్లతో సహా కళాశాల చేస్తున్న మోసాన్ని వివరించారు. దీనిపై విద్య శాఖ మంత్రి స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పవన్, జస్వంత్ కుమార్ పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

### -సకల జీవులకు ప్రాణాధారం భూమి

**శ్రీకాకుళం, ఏప్రిల్ 22(వార్త):** భూమాతను రక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత ఎంతైనా ఉందని శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కోరాడ త్రినాథస్వామి అన్నారు. మంగళవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేడీ మాట్లాడుతూ మన తల్లి తొమ్మిది నెలలు మోస్తే భూమి మనం పుట్టినప్పటి నుండి కడ వరకు మోస్తుందని అటువంటి భూమితో ఉన్న బంధాన్ని మరిచి విచక్షణా రహితంగా మానవుడు ప్రవర్తించడం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ తరుణంలో పుడమి తల్లి ఆయుస్సును పెంచేందుకు ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జీవకోటికి ఆహారాన్ని అందించే నేలతల్లి రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని లేనిచో శాంతియుత జీవనం కష్టమన్నారు. అభివృద్ధి పేరుతో మనిషి చేసే విధ్వంసానికి భూమి బలైపోతుందని, ఈ పరిస్థితి నుండి భూమాతను పరిరక్షించేందుకు ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాలు పర్యావరణ వేత్తలు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులు మోతాదుకు మించి వ్యవసాయరంగంలో ఎరువులు పురుగుమందులు వాడటం వల్ల భూసారం తగ్గుతుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచించిన మేరకు మాత్రమే ఎరువులు, పురుగు మందులు వాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టార్ వాకర్స్ క్లబ్ కోఆర్డినేటర్ శాసపు జోగినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్, పీజీ గుప్తా, బివి రవిశంకర్, డాక్టర్ జి ఎన్ రావు, గుడ్ల జగ్గారావు, గేదెల లక్ష్మీ, జీ. వాసుదేవరావు, ఎస్. సంజీవరావు, నందిగామ కామేశ్వర రావు,గీత, శాంతి,జ్యోతి, మల్లిబాబు, మోహన్, గోలీ, ఉమా మహేశ్వరరావు, సంతోష్... మామిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పర్యావరణ హితాన్ని కాంక్షించి విరివిగా మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్న జామి చంద్రశేఖర్, జై శ్రీరామ్‌ను సత్కరించారు.






### పునరుత్పాదక వనరులతో భూమికి పునర్జీవం

**పలాస, ఏప్రిల్ 22(వార్త) :** పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంతోనే కర్బన ఉద్గరాలు, భూతాపం తగ్గించడం ద్వారా భూమికి పునర్జీవనం అంటూ ఏప్రిల్ 22 - ప్రపంచ ధరిత్రీ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు పలాస మండలం లోని, బ్రాహ్మణతర్లా - జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలోని జాతీయ హరిత దళ క్లబ్, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ఎర్త్ డే అంశం 'మన ఇంధనం-మన భూగోళం' గుర్తుగా విద్యార్థులు గ్లోబు ఆకారంలో మానవహారంగా, పునరుత్పాదక ఇంధనాలు అయిన సౌర, పవన, జీవ ఇందనాలుగా ఏర్పడి, సేవ్ ఎర్త్ నినాదంతో భూమిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణా రావు, నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగగా ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు, మధుబాబు, రమేష్, సుధాకుమారి, జనార్ధన రావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, యామిని, కిషోర్, మెహర్ సుధ, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, మధుసూదన్ రవితేజ, కోటేశ్వరరావు, తులసిరాణి పాల్గొన్నారు.

### జ్ఞానభారతిలో..



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 22(వార్త):** జ్ఞాన భారతి పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం పాఠశాల కార్యదర్శి,ముఖ్య కార్యనిర్వహణ అధికారి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పాండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

### ధరిత్రిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ వహించాలి ..




**ఎల్ఎన్ పేట, ఏప్రిల్ 22(వార్త):** లక్ష్మీనర్సుపేట ప్రాధమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు లయన్.డా.ఎం.కె.మిశ్రో ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.మిశ్రో మాట్లాడుతూ ధరిత్రి (భూమి)ని పరిరక్షణకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దీని కోసం మొక్కలు నాటడంబీ ప్లాస్టిక్ రహిత వస్తువులు వినియోగం తగ్గించడం వంటి వాటిని చేయాలని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ఉపేంద్ర, విద్యార్ది -విద్యార్ధీనీలు పాల్గోన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ధరిత్రి రక్షణ కొరకు ర్యాలీ నిర్వహించారు.

### కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ..

**మందస, ఏప్రిల్ 22(వార్త):** ధరిత్రి దినోత్సవం సందర్భంగా మందస మండలం వీరగున్నమ్మపురం పరిధిలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ రఘుపాత్రుని వాసంతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంనకు జిల్లా విద్యాశాఖాది ,కారి తిరుమలచైతన్య హాజరయ్యారు. విద్యాలయం ఆవరణలో విద్యార్దులచే నిర్వహించిన ప్లాంటేషన్, క్యూఆర్ కోడ్ స్కాన్ కార్యక్రమం, స్కాట్స్, గైడ్స్ పని తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖధికారి తిరుమలచైతన్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలలో అవగాహన కల్పించడమే అన్నారు. కార్యక్రమంలో మందస ఎంఈఓ-2 యర్రంనాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది బి. భాగ్యలక్ష్మీ, భవానీ, లలితకుమారి, ఇంద్రావతి, లావణ్య, మీనా, సంతోషి, పావని, అశ్వని, ఉమాసుందరి, వీరమణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.






## తలసేమియా పిల్లలకు అండగా నిలుస్తాం

**- రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన రావు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 22(వార్త):** తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు అండగా నిలుస్తామని, జిల్లాలో ఎంతమంది పిల్లలున్నా, వారందరికీ ఉచితంగా రక్తాన్నందిస్తామని రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన రావు మంగళవారం అన్నారు. కానీ నెగెటివ్ గ్రూప్స్ చాలా తక్కువ ఉంటాయని, జిల్లాలో ఏ ఒక్కరికైనా నెగెటివ్ గ్రూప్స్ ఉన్నట్లయితే మానవత్వంతో ఆలోచించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏ రక్తనిల్వ కేంద్రంలోనైనా రక్తదానం చేసి తలసీమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలు నిలపాలన్నారు. ఈ రోజు హిరమండలానికి చెందిన భవాని అనే చిన్నారికి ఓ నెగెటివ్ రక్తాన్ని ఉచితంగా అందించామని, భవానికి ప్రతి పదిహేను రోజులకి రక్తాన్ని అందించాలని, లేదంటే చిన్నారి ప్రాణాలకే ముప్పన్నారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు తోపాటు, నగరంలో న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు, లయన్స్ బ్లడ్ బ్యాంకు, విజయశ్రీ బ్లడ్ బ్యాంకు, నరసన్నపేట మోక్ష బ్లడ్ బ్యాంకు, పలాస ప్రాణదాత బ్లడ్ బ్యాంకుల సహకారంతో ఈ చిన్నారికి అందుబాటులో ఉండే రక్త నిల్వల కేంద్రం ఇప్పటివరకు సహాయమందించారన్నారు. యువత ముందుకువచ్చి రక్తదానం చెయ్యాలని, రక్తదానం, అమితమైన దానమని, రక్తదానంతో ఆరోగ్యం పదిలమన్నారు. తలసీమియా చిన్నారులకు రక్తాన్ని అందించటంలో సేవకులు, లయన్స్ క్లబ్ మార్కెటింగ్ చైర్పర్సన్ ఉర్లం. శివతేజ, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది. ఉమా శంకర్, పోలాకి గ్రామానికి చెందిన సాయి తదితరులు తమవంతు పాత్ర పోషించి చిన్నారుల ప్రాణాలు కాపాడుతుండటం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ జి.రమణ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అనంతపల్లి.నర్సింగ రావు, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది. ఉమా శంకర్, బాధిత చిన్నారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మద్దతు ధరపై రాగుల కొనుగోళ్లు ప్రారంభం



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 22(వార్త):** సంతబొమ్మాళిలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రబీ2024-25 కు సంబంధించి కనీస మద్దతు ధర పై రాగుల(రాగి పంట) కొనుగోలు చేయుటకు గాను కొనుగోలు కేంద్రం స్థానిక పి ఏ సి ఎస్ ప్రాంగణంలో మంగళవారం ప్రారంభించారు . కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు జీరు భీమారావు,రెడ్డి అప్పన్న మాట్లాడుతూ చిరుధాన్యపు పంట అయిన రాగి పంటకు మద్దతు ధరపై ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషిచేసి రైతుల శ్రేయస్సే తన ఏకైక లక్ష్యమని ఆచరణలో చూపిస్తున్న గౌరవ వ్యవసాయ శాఖమాత్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారికి రైతులందరి తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పొట్టు తీసిన రాగులు క్వింటాల్ ఒక్కింటికి ?4290/-చొప్పున కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసిన 2రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు మాట్లాడుతూ రాగి పంటను కొనుగోలుకు అనుగుణంగా ప్రాసెస్ చెయ్యడానికి ప్రత్యేక యంత్రం మండలంలోని రైతులకు అందుబాటులో ఉన్న దృష్ట్యా రానున్న సీజన్లలో మండలంలో రాగిపంట విస్తీర్ణం వేలల్లో పెరగడానికి మార్గం ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి పి ఏ సి ఎస్ సి ఈ ఓ మాధురి, వ్యవసాయ సహాయకుడు వాదాల బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పుక్కళ్ళ శ్రీనివాసరావు, కూచెట్టి కాంతారావు, దూపాన వెంకటరమణారెడ్డి, సూరాడ ధనరాజు, శవ్వాన ప్రసాదరావు, మెండ త్రినాధరావు, అట్టాడ తిరుపతిరావు, పల్లి జోగారావు, పప్పుకృష్ణారావు,మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546